
కుంటాల : శ్రమదానం చేస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు


లోకేశ్వరం : వీధులను శుభ్రం చేస్తున్న గ్రామస్తులు

# పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి


భైంసా : బస్టాండ్ ఆవరణలో శుభ్రం చేస్తున్న మున్సిపల్ కమిషనర్, సిబ్బంది , తదితరులు

- మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు
- ఊరూరా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు

భైంసా, అక్టోబర్, 1: పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని బస్టాండ్, ప్రభుత్వ ఏరియా సుపత్రి, పలు వార్డుల్లో 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్ల ఆవరణలో మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా చేసి పంచాయతీ సిబ్బందికి అందించాలని, నీళ్ల ట్యాంకులను తరచూ శుభ్రంచేయాలని సూచించారు. ఇందులో ఏరియా స్పత్రి సూపరింటెండెంట్ డా. కాశీనాథ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అనిస్, సిబ్బంది ఉన్నారు.

**వానల్‌పాడ్‌లో ..**

భైంసాటౌన్, అక్టోబర్, 1 : మండలంలోని వానల్‌పాడ్ గ్రామంలో గ్రామస్తులు ఆదివారం గంటపాటు శ్రమదానం చేసి ప్రధాన వీధుల్లోని చెత్తాచెదారాన్ని తొలగించారు. బీఆర్ఎస్ నాయకులు, ఉప సర్పంచ్ దగ్గే ఈశ్వర్, కార్యదర్శి చాట్ల గాయత్రి, కారోబార్ నారాయణ, బీఆర్ఎస్ నాయకులు గణేశ్ పాటిల్, రాంకుమార్ తదితరులు ఉన్నారు.

**జోహర్‌పూర్‌లో..**

లోకేశ్వరం, అక్టోబర్, 1 : మండలంలోని జోహర్‌పూర్ గ్రామంలో పలు వీధులు, స్కూళ్లను శుభ్రం చేశారు. ఆలయాల వద్ద చెత్తాచెదారం లేకుండా చేశారు. రోడ్డుకిరువైపులా పిచ్చిమొక్కలు తొలగించారు. అలాగే పలు వీధులగుండా తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపీడీవో సల్మాన్‌రాజ్, సర్పంచ్ ఎర్ర వ్వ, ఉప సర్పంచ్ భోజన్న, సెక్రటరీ సృజన, ఉపాధిహామీ సిబ్బంది ఏపీవో టీఏలు హరిత, శారద కారోబార్ నర్సయ్య, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

**కుంటాల మండలంలో..**

కుంటాల, అక్టోబర్, 1 : మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం శ్రమదానం నిర్వహించారు. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో డీఎల్పీవో శివకృష్ణ పాల్గొన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రాంతాన్ని శుభ్రం చేశారు. గ్రామ సర్పంచ్ సమతావెంకటేశ్, ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, ఎంపీవో రహీం, ఏపీఎం అశోక్, ఏపీవో నవీన్, పంచాయతీ కార్యదర్శి రాజాబాపు, జాగృతి అధ్యక్షుడు బోగ లక్ష్మణ్, సబ్బిడి గజేందర్, ఏఎన్ఎంలు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

**తానూర్ మండలంలో..**

తానూర్, అక్టోబర్, 1 : మండలవ్యాప్తంగా గ్రామాల్లోని పరిసరాలు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా భోసి గ్రామ సర్పంచ్ శివరాత్రే ఆనంద్ మాట్లాడుతూ పరిసరాల శుభ్రతతోనే అందరం ఆరోగ్యంగా ఉంటామన్నారు. మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు తాడేవార్ విఠల్, ఉప సర్పంచ్ నయూమ్, మాజీ సర్పంచ్ జాదవ్ మాధవ్‌రావ్‌పటేల్, మాజీ జట్పీటీసీ ఉత్తం బాలేరావ్ వీడీసీ సభ్యుడు రాజ్‌కుమార్, మాజీ సర్పంచ్ మోహన్ గౌడ్, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.


తానూర్ : భోసి గ్రామంలో పరిసరాలు శుభ్రం చేస్తున్న సర్పంచ్, గ్రామస్తులు


భైంసాటౌన్ : చెత్తను తొలగిస్తున్న వానల్‌పాడ్ గ్రామస్తులు

## పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

- ఎంపీడీవో సురేశ్ బాబు
- పలు గ్రామాల్లో పర్యటన

ముథోల్, అక్టోబర్, 1 : పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో సురేశ్ బాబు అన్నారు. మండలకేంద్రంతో పాటు పలు గ్రామాలను ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు డ్రైనేజీల్లో పూడిక తీస్తూ బ్లీచింగ్ పౌడర్‌ను చల్లాలని పంచాయతీ సెక్రటరీలకు సూచించారు. ప్రజలకు కూడా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్‌లు, తదితరులు ఉన్నారు.

## నేడు రక్తదాన శిబిరం

భైంసా, అక్టోబర్, 1:పట్టణంలోని గాంధీ గంజ్‌లో మార్కెట్ గణేశ్ మండలి ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు సంజీవ్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు గాంధీ గంజ్‌లో కార్యక్రమం ప్రారంభవుతుందని, అనంతరం అన్నదానం ఉంటుందని తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన డీసీసీబీ చైర్మన్


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి

దస్తురాబాద్,అక్టోబర్ 1 : మండలంలోని దేవునిగూడెం గ్రామానికి చెందిన ప్రొద్దుటూరి శ్రీనివాస్ రెడ్డి తల్లి శనివారం మృతి చెందింది. కాగా ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట బీర్పూర్ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేకల నాగయ్య, నాయకులు అశోక్ రెడ్డి, నల్ల మల్లారెడ్డి, గుజ్జుల తిరుపతి, లక్ష్మణ్ రెడ్డి ఉన్నారు.


మహాలక్ష్మి ఆలయం నుంచి కాలినడకన శబరిమలకు బయలుదేరి వెళ్తున్న స్వాములు

# శబరిమలకు పాదయాత్ర

తానూర్, సెప్టెంబర్, 1: మండలకేంద్రానికి చెందిన అయ్యప్ప స్వాములు విఠల్, సుధాకర్ మండలకేంద్రం నుంచి కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి ఆదివారం పాదయాత్రగా బయలుదేరారు. అంతకుముందు గురుస్వాములు, గ్రామస్తులు వారిని మహాలక్ష్మి ఆలయంలో శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో గురుస్వాములు హున్‌గుందే పుండ్లిక్, దార్మోడ్ సిద్ధు, కృష్ణమాచారి, రాజు, సంతోష్, నగేశ్, గణేశ్, సంతోష్, మాజీ సర్పంచ్ జాదవ్ మాధవ్‌రావ్‌పటేల్, గ్రామస్తులు గంగారెడ్డి, బండారే రాజు, యోగేశ్, రెంజర్ల ప్రసాద్, శ్రీనివాస్, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గౌడ కులస్తుల పోస్టర్ ఆవిష్కరణ


కుంటాల : పోస్టర్ ఆవిష్కరిస్తున్న గౌడ కులస్తులు

భైంసా, అక్టోబర్, 1 : ఈ నెల 3న నిర్మల్‌లోని ఆర్కే కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించనున్న గౌడ జన హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మోకు దెబ్బ గౌడజన గర్జన రాష్ట్ర మహాసభ పోస్టర్‌ను ఆ సంఘం నాయకులు పట్టణంలో ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభకు రాష్ట్ర మంత్రులు శ్రీనివాస్ గౌడ్, అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, రాష్ట్ర గీతా కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్, జాతీయ అధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్, రావుల సిద్ధిరాములు గౌడ్, తదతరులు హాజరుకానున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు మురళీ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనక గౌడ్, జిల్లా నాయకులు ఆకుల శ్రీనివాస్ గౌడ్, అంజయ్య గౌడ్, ముష్కం అశోక్ గౌడ్, వెంకటేశ్ గౌడ్, తిరుపతి గౌడ్ పలువురు ఉన్నారు.


భైంసా : పోస్టర్ విడుదల చేస్తున్న గౌడ సంఘం నాయకులు

**విజయవంతం చేయాలి**

కుంటాల, అక్టోబర్, 1 : నిర్మల్‌లో ఈ నెల 3న నిర్వహించనున్న మోకు దెబ్బ గౌడ జన గర్జన మహాసభను విజయవంతం చేయాలని నాయకులు బండి రమణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం సభ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.

## వినాయక నిమజ్జనం

కుంటాల, అక్టోబర్, 1: మండలకేంద్రంలో ఆదివారం గణేశ్ నిమజ్జనం ముగిసింది. అంతకుముందు అందంగా అలంకరించిన వాహనాలపై గణనాథులను శోభాయాత్రగా తీ సుకెళ్లి సమీప వాగులు, చెరువుల్లో నిమజ్జనం చేశారు. అలాగే మండపాల వద్ద అన్నదానాలు నిర్వహించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు.


నృత్యం చేస్తున్న చిన్నారులు, యువకులు